# నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784



## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | గురువారం | 10 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 38 | పేజీలు : 8 | వెల : 4/-


# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే మాక్ అసెంబ్లీ పెడదాం..



- కృష్ణా జలాలపై చర్చకు సిద్ధమా
- మా మంత్రులు వస్తారు.. నన్ను రమ్మన్న వస్తా
- చర్చకు సిద్ధమేనా..? కెసిఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- తెలంగాణ జలాలను ఆంధ్రకు ఇచ్చిందే కెసిఆర్

(నేటి ప్రభాత సూర్య- పొలిటికల్ బ్యూరో)

బనకచర్ల ప్రాజెక్టుపై రెండు రాష్ట్రాల మధ్య మొదలైన వివాదం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద రాజకీయ దుమారానికి కారణమైంది. తెలంగాణ జలాలు ఆంధ్రకు మళ్లించడంలో కెసిఆర్ పాత్ర ఉందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో మొదలైన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారింది. దీనిపై కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య వాద ప్రతి వాదాలు, సవాలు, ప్రతి సవాలు కొనసాగుతున్నాయి. తాజాగా ఇదే వ్యవహారంపై కేసీఆర్ ను ఉద్దేశిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కృష్ణా జలాలపై ఎర్రవల్లి ఫామ్ హౌస్ లోనే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ ఆరోగ్యం బాగా లేదంటే.. తారీఖు చెబితే మా మంత్రులంతా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వస్తారు.. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లోనే

మిగతా 2వ పేజీలో..

- బూస్ట్ ఇచ్చేందుకు తెలంగాణ సర్కార్ చర్యలు
- భూమి ధరల హెచ్చు తగ్గులపై అధ్యయనం
- త్వరలో భూ విలువ పెంచుతూ నిర్ణయం..?
- కొన్ని చోట్ల 100 నుంచి 400 శాతం మేర పెంపు
- ప్రాంతాలను బట్టి ప్లాట్ ధరలు 15 నుంచి 30 శాతం వరకు
- స్థలాల విలువ 1 నుంచి 4 శాతం వరకు పెంపు
- ప్రతి ఏటా ధరలు పెంచాలని నిర్ణయం?

# తెలంగాణలో రియల్ భూమ్?



(నేటి ప్రభాత సూర్య- పొలిటికల్ బ్యూరో)

తెలంగాణ రాష్ట్రం వచ్చాక భూముల విలువలు భారీగా పడిపోయాయి అన్న విమర్శ నేపథ్యంలో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ ఆ అపవాదు నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రియల్ ఎస్టేట్ రంగాన్ని గాడిన పెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర సర్కార్ వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో భూముల విలువలు ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమాంతంగా పెంచుతుండగా.. తాజాగా ప్రభుత్వం కూడా ఆ దిశగా అడుగులేస్తోంది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో భూముల ధరలు పెరగనున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువను సవరించాలని ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

# నిజాలు చెప్పే ధైర్యం లేకే.. తప్పుడు మాటలు

- 50 ఏళ్లుగా తెలంగాణకు దగా చేసిన కాంగ్రెస్
- పదవుల కోసం నాటి నుండే ఆంధ్రులకు దాసోహమయ్యారు
- అప్పుడు, ఇప్పుడూ ఎప్పుడూ మీది ద్రోహ చరిత్రనే
- రేవంత్ సర్కార్‌పై మండిపడ్డ హరీష్ రావు



(నేటి ప్రభాత సూర్య- పొలిటికల్ బ్యూరో)

పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీళ్లు సరఫరా చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తే.. అది పక్కన బెట్టి అబద్దాలతో నిండిన పీపీటీల కంపు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి పనికి రాని పీపీటీలతో మరోసారి అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని విమర్శించారు. నిజాలు చెప్పే దమ్ములేక తప్పుడు లెక్కలతో, తప్పుడు మాటలతో

మిగతా 2వ పేజీలో..



2 లో..

## నమిబియా పర్యటనలో మోడీ

ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

నమిబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమిబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు.

# అవసరమైన యూరియా ఇస్తాం

- తెలంగాణ రైతాంగానికి కేంద్రమంత్రి జేపీ నడ్డా హామీ
- ఫలించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం
- రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని నడ్డా సూచన
- యూరియా సరఫరా కై అధికారులకు ఆదేశాలు



(నేటి ప్రభాత సూర్య- న్యూఢిల్లీ బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన సక్సెస్ దిశగా అడుగులు వేస్తోంది. యూరియా కొరతపై రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరగా తాజాగా కేంద్రం తెలంగాణ రైతాంగానికి భారీ శుభవార్త చెప్పింది. తెలంగాణకు ఎరువుల కొరత తీరుస్తామని పేర్కొంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి వినతికి కేంద్ర ప్రభుత్వం స్పందించింది. తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణకు ఎరువుల కొరత తీరుస్తామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర

మిగతా 4వ పేజీలో..



## వ్యవసాయం చేస్తా..!

- రాజకీయాల నుంచి తప్పుకున్నాక అదే నా ప్రాధాన్యం
- హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు
- ఆధ్యాత్మిక జీవనంతో పాటు.. ప్రకృతి వ్యవసాయం

2 లో..

రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు.

# మహిళలకు మరో కానుక

(నేటి ప్రభాత సూర్య- పొలిటికల్ బ్యూరో)

- రంగం సిద్ధం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్
- దసరాకు చీరల పంపిణీ
- ఒక్కొక్కరికి రెండేసి చీరలు
- వేగంగా కొనసాగుతున్న చీరల తయారీ ప్రక్రియ
- భారీగా నిధుల విడుదల



రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన తెస్తామని పదేపదే చెబుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలకు సర్కార్ పథకాలలో సముచిత స్థానం కల్పిస్తోంది. తాజాగా మహిళలకు మరో వరం అందించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని 65 లక్షల మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ చీరల తయారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 318 కోట్లను ఇప్పటికే విడదల చేసింది. ప్రస్తుతం 1.25 కోట్ల మీటర్లతో 20 లక్షల చీరల తయారీ

మిగతా 2వ పేజీలో..



## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

- వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు
- 9మంది మృతి.. పలువురికి గాయాలు

4 లో..

గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్?

- కోర్ అర్బన్ రీజియన్ కారిడార్‌కు గ్రీన్ సిగ్నల్
- హైదరాబాద్‌లో రెండు ఎలివేటెడ్ కారిడార్ల
- 6.85 లక్షల చదరపు మీటర్ల భూమి హెచ్ఎండీఏకు బదలాయింపు
- ప్రతిపాదనలకు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం
- మారనున్న హైదరాబాద్ నగర రూపురేఖలు



(నేటి ప్రభాత సూర్య- పొలిటికల్ బ్యూరో)

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో హైదరాబాద్ ఒకటి. తాజాగా హైదరాబాద్ కు మరో పెద్ద కారిడా రాబోతోంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఇదిలా ఉంటే హైదరాబాద్ కోర్ సిటీకి మరింత మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టి సారించింది. కోర్ అర్బన్ సిటీతో పాటు, సెమీ అర్బన్, రూరల్, అవుటర్ రింగ్ రోడ్ లోపలి ప్రాంతాలను పూర్తిస్థాయి అభివృద్ధిపై ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించనుంది. పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభా అవసరా లకు అనుగుణంగా రాబోయే 25 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని అవసర మైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించి ప్రత్యేకంగా సమగ్రమైన పాలసీని తయారు చేయాలని ఆదేశించారు. దీనికి అనుగుణంగా హెచ్ఎండీఏ కిందటి నెల 29వ తేదీన రక్షణ మంత్రిత్వ శాఖతో ఓ పరస్పర అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల్లో భాగంగా రెండు ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించబోతోంది తెలంగాణ ప్రభుత్వం. హైదరాబాద్‌లో

మిగతా 2వ పేజీలో..

# విద్యార్థులకు సువర్ణ అవకాశం

- తెలంగాణలో 34 మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్



(నేటి ప్రభాత సూర్య- జనరల్ బ్యూరో)

తెలంగాణలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అదేవిధంగా రాష్ట్రంలోని 4090 ఎంబీబీఎస్ సీట్లను యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఒక్క కాలేజీకి కూడా మెడికల్ కమిషన్ జరిమానా విధిం చకపోవడం విశేషం. ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు తీసుకుందటున్న చర్యలను కూడా ఎన్ఎంసీ ప్రశంసించింది. ఫ్యాకల్టీ కొరతను అధిగమిం చేందుకు ప్రభుత్వం పెద్ద సంఖ్యలో ప్రమోషన్లు ఇవ్వడమే కాకుండా, 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు, అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించి వారందర్నీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపల్, టీచింగ్ హాస్పిటల్స్‌కు సూపరింటెండెంట్లుగా ఎన్ఎంసీ నియమించింది. అదేవిధంగా అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 278మందికి ప్రొఫెసర్లుగా పదోన్నతలు కల్పించింది. ఈ ప్రమోషన్లతో అన్ని కాలేజీల్లో

మిగతా 2వ పేజీలో..



# నేడు మరోమారు ఆసుపత్రికి కేసీఆర్

## వైద్యుల సూచన మేరకే... ?

(నేటి ప్రభాత సూర్య- పొలిటికల్ బ్యూరో)

వైద్యుల సూచన మేరకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మరోసారి యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. నేడు ఆయన సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. వైద్యుల సూచన మేరకే ఆయన ఆసుపత్రికి వెళ్లనున్నట్లు కేసీఆర్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వైద్య పరీక్షల అనంతరం మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌కు వెళ్లే అవకాశముందని వారు వెల్లడించారు. అయితే గత ఐదు రోజులుగా కేసీఆర్ నందినగర్‌లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఓపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సైతం సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. ఈ విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్.. నేరుగా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. అనంతరం కొద్ది రోజుల తర్వాత ఆయన అనారోగ్యానికి గురయినట్లు తెలుస్తుంది. అంటే.. జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు సీజనల్ జర్వంతో బాధపడినట్లు సమాచారం. ఆ క్రమంలో జులై 3వ తేదీన ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి కుటుంబసభ్యులతో కలిసి కేసీఆర్ చేరుకున్నారు. అనంతరం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లారు. అయితే ఇంటి వద్ద కేసీఆర్‌కు వైద్యులు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కానీ మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని.. అందుకు ఆసుపత్రిలో చేరాలంటూ కేసీఆర్‌కు వైద్యులు సూచించారు. దీంతో కేసీఆర్ ఆసుపత్రిలో చేరారు. ఆ తర్వాత ఆయన డిశార్చ్ అయ్యారు. దాదాపు వారం రోజుల తర్వాత కేసీఆర్ మళ్లీ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు.

# పాఠశాల్లలో మధ్యాహ్న భోజనానికే కరువు

- విద్యార్థుల కడుపునింపడం గురించి ఆలోచించాలి
- విజన్ 2047 గురించి మాట్లాడుతూ..కాలక్షేపతం తగదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ- అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. విద్యాశాఖ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన మంత్రి లేడా అని అన్నారు. ఇంకెన్నాళ్లు మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు- పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# కల్తీకల్లు బాధితులకు మంత్రి జూపల్లి పరామర్శ

## కల్లు తయారీదారులను వదలమని హెచ్చరిక

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** నగరంలో కల్తీ కల్లు వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు సీరియస్ అయ్యారు. అమాయకుల ప్రాణాలు తీస్తున్న కల్తీకల్లును అరికడతామని అన్నారు. నగరంలో కలుషితమైన కల్లు తాగి 19 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కాగా బాధితుల్లో ముగ్గురు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న కల్లు బాధితులని మంత్రి జూపల్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. మెరుగైన చికిత్స కోసం బాధితులను నిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న 15 మంది పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌లు సీజ్ చేశామని, కల్లు కాంపౌండ్ నిర్వాహకులను అరెస్టు చేశామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో దీనికి కారణమైన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కల్లు శాంపిల్‌ను కెమికల్ టెస్ట్ కోసం ల్యాబ్‌కి పంపినట్లు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉంది

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉందని, పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగాఉన్నానని, బిజెపి మహిళానేత మాధవీలత అన్నారు. అయితే పార్టీ తీసుకునే ఎలాంటి నిర్ణమైనా కట్టుబడి పనిచేస్తానని అన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. పార్టీ వీడి ఎందుకు వెళ్లి పోయారో ఆయనకే తెలియదని బీజేపీ నేత మాధవీత వ్యంగ్యంగా అన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్ఠానం అవకాశం ఇస్తే.. ఆ రోజు పార్టీలో మగాళ్లు లేరా అని రాజాసింగ్ ప్రశ్నించారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. అయినా రాజాసింగ్ తన తమ్ముడేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో ఇలా వీడి వెల్లడం సరికాదన్నారు. సమస్యలను చర్చించుకోకుండా బహిరంగంగా విమర్శలు చేయడం కూడా సరికాదన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ నేత మాధవి లత మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల్లో తన తమ్ముడు రాజా సింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు- వచ్చాయని పేర్కొన్నారు. గోషామహల్ కాదు ప్రస్తుతం అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటిస్తున్నానన్నారు. తనకు ఒక్క గోషామహల్ నియోజకవర్గమే కాదని.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తన పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇష్టమన్నారు. తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవి లత వెల్లడించారు. పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు భయ పడుతుందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆమె డిమాండ్ చేశారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ ఇచ్చే డబ్బుల మూటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేస్తుందని మండిపడ్డారు. దీనిపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవి లత బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనిపై మరికొద్ది రోజుల్లో ఎన్నికల సంఘం ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ ఉప ఎన్నికపై మాధవి లత స్పందించడం ద్వారా తాను బరిలో ఉంటానని సంకేతాలు ఇచ్చారు.

పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధం

బిజెపి మహిళానేత మాధవీలత



# యెమెన్ జాతీయుడి హత్య కేసు

- భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష
- క్షమాభిక్ష తిరస్కరించిన అధ్యక్షుడు
- జూలై 16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :



యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు వచ్చే వారం జూలై 16న ఉరిశిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్‌అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విష యం తెలిసిందే. అప్పటి నుండి ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని,ఆమె కుటుంబ సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతు న్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలి పాయి. సాధ్యమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నా మని స్పష్టం చేశారు. ఉరిశిక్ష పడిన ప్రియా క్షమా భిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి గతం లో తిరస్కించారు. 2017 నుంచి యెమెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నిమిష ప్రియాకు హత్య నేరా నికి గాను 2018లో అక్కడి సుప్రీంకోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది. తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసిన ప్రియా హత్యచేసినట్టు- పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసులోనే ఆమెను దోషిగా నిర్ధారించిన ట్రయల్ కోర్టు.. ఉరిశిక్ష ఖరారు చేసింది. దీనిపై ఆమె అక్కడ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా.. కింద కోర్టు తీర్పును సమర్ధించింది. చివరకు క్షమాభిక్ష కోసం యెమెన్ అధ్యక్షుడికి ప్రియా పెట్టుకున్న అభ్యర్థన తిరస్కరణకు గురయ్యింది. కోచిలో పలువురు ఇళ్లలో పనికి వెళ్లే తన తల్లికి సాయంగా ఉండాలని నిర్ణయించుకున్న నిమిష ప్రియ 19 ఏళ్లు కూడా నిండకుండానే 2008లో యెమెన్‌కు వెళ్లింది. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడింది. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లాడు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్ది కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు. నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి. మాహ్దికు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లింది.

# న్యాయవాదుల సంక్షేమానికి పెద్దపీట

బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

తెలంగాణ బార్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ. నరసింహా రెడ్డి వెల్లడించారు. న్యాయవాదుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బార్ కౌన్సిల్ పలు నిర్ణయాలు తీసుకున్నట్లు- ఆయన తెలిపారు. ఒకవేళ న్యాయవాదులు మృతి చెందితే.. వారి కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం అందిస్తామని చెప్పారు. అలాగే న్యాయవాదులకు వచ్చే ఆరోగ్య భీమాను రూ. 5 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వం గతంలో న్యాయవాదులకు హామీ ఇచ్చిన రూ. 100 కోట్లు- వెంటనే చెల్లించాలని బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలాఉండగా.. 35 సంవత్సరాల పైబడిన ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులందరికీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో చోటు కల్పిస్తామని ఈ సందర్భంగా నరసింహా రెడ్డి తెలిపారు.

# ఎసిబి వలలో మహిళా అధికారి

8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు- గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు- విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు-



గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు- కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు- మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు- సూర్య తెలిపారు. కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

# అవసరమైన యూరియా ఇస్తాం

మొదటిపేజీ తరువాయి..

రసాయన, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి నడ్డాతో సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఈమేరకు నడ్డాను కోరారు. మంగళవారం దిల్లీలోని కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో రేవంత్ రెడ్డి ఈ విజ్ఞప్తి చేశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్- జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని సీఎం రేవంత్ నడ్డా దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు చేరి, సాగు పనులు జోరుగా సాగుతున్న సమయంలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. ఈ మేరకు ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జూలై, ఆగస్టు నెలల్లో యూరియాను నిరాటంకంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై స్పందించిన కేంద్ర మంత్రి నడ్డా రైతుల అవసరాలను తీర్చడానికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కు అవసరమైన మేరకు సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సమానంగా ఎరువులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కోరారు. ఇదే సమయంలో తెలంగాణలో యూరియా వినియోగం పెరుగుతుండటంపై కేంద్ర మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24 యాసంగి తో పోలిస్తే 2024-25 యాసంగి లో యూరియా అమ్మకాలు 21% అధికమయ్యాయని అన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని ప్రస్తావించారు.

# సంపాదకీయం

## రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంట పెట్టుబడులు అందిస్తున్నామని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించు కుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలున్నాయి. పంటనష్టం, దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరిణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించడం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతున్నాయి.

రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యంగా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు.

ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు.

వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించగలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం

**స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు**

**సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది**




**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**
ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి. వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటి పారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటి ద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతో పాటు పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించవచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి. ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు. మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం. ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్తిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.

# తొలి అడుగులో..సమస్యల వెల్లువ

- **మంత్రులు ఎక్కడికి వెళ్లినా సమస్యల ప్రస్తావన**
- **పరిష్కరించదగ్గవే అయినా నిర్లక్ష్యం తగదు**
- **సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే స్థానిక ఎన్నికల్లో దెబ్బ**



**అమరావతి, నేటి ప్రభాత సూర్య :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు పుంఖానుపుంఖాలుగా సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే. అయితే ఏ మేరకు చిత్తశుద్ధితో ముందుకువెళతారన్నది ముఖ్యం. ఇటీవల వారసత్వ మార్పిడి విషయంలో వచ్చిన దరఖాస్తులే ఇందుకు నిరదర్శనం. ఈ సమస్య సరిష్కారం కోసం ప్రభుత్వం సక్సెసేషన్ కార్యక్రమం చేపట్టబోతున్నది. ఇందులో వంద రూపాయలకే తండ్రి నుంచి సంక్రమించిన హక్కులకు పట్టా లభించబోతున్నది. అలాగే ఇల్లు తదితర సమస్యలుకూడా ఇలాగే ఉన్నాయి. వీటిని కూడా పరిష్కరించాలని కోరుతున్నారు . సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపగలదు. దీనిని దృష్టిలో ఉంచుకునే టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి అడుగు కార్యక్రమాన్ని రూపొందించారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, తాగునీరు, వైద్యం, రోడ్లు, వ్యవసాయానికి సాయం వంటి అంశాలపైనే ఎక్కువగా వినతులు ఉన్నట్లు నియోజకవర్గ ఇన్చార్జీలు చెబుతున్నారు. గైర్హాజరుకు అవకాశం లేకుండా ఇంటింటికీ నేతలు, కార్యకర్తలు వెళ్లాల్సిన సమయంలో ఎవరూ గైర్హాజరు కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక లోకేషన్ చొప్పున ఫీడ్ చేసిన ట్యాబ్లను నేతలకు ఇస్తున్నారు. ఒక ఇంటి పర్యటన పూర్తయిన తరువాతే మరో ఇంటి వివరాలు ట్యాబ్లో కనిపించేలా రూపకల్పల చేయడం విశేషం. అలాగే ఒక్కో ఇంటికి మూడు నిముషాల సమయం ఇస్తున్నారని, రోజుకు కనీసం 30 ఇళ్లకు వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారని తెలిసింది. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రతి ఎంఎల్ఎను ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశిరచారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులతో పాటు శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లాలని చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికోసం పలువురు పార్టీ నేతలకు కూడా నియోజకవర్గ ఇన్ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, ఆ కుటుంబంలోని సభ్యుల ఫోటోలతో సహా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాష్బోర్డులో అప్‌లోడ్ చేయాలని సిఎం సూచించారు. అయితే, ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ప్రజల నుండి వినతుల వర్షం కురుస్తోందని టిడిపి నాయకులు చెబుతున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతులు పెద్ద సంఖ్యలో అందిస్తుడటం టిడిపి నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఎన్నికలు జరిగేలోగా వీటిని పరిష్కరించకపోతే, వినతులు ఇచ్చిన వారే మరో రకంగా స్పందించే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వచ్చే ఏడాది ఆరంభంలోనేపంచాయితీలు, మండల పరిషత్, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 2021లో ఈ విభాగాలకు ఎన్నికలు జరగ్గా, తిరిగి 2026 ప్రారంభంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

- **వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు**
- **9మంది మృతి.. పలువురికి గాయాలు**

**అహ్మదాబాద్- నేటి ప్రభాత సూర్య :** గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారనిపద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కు కున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కడఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## సింగరేణిలో సమ్మెకు దిగిన కార్మికులు



**గోదావరిఖని- నేటి ప్రభాత సూర్య :**
నూతన కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణ చర్యల్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా కార్మికులు సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా బెల్లంపల్లి పరిధిలో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. గనుల్లో స్వచ్ఛందంగా విధులు బహిష్కరించారు. మందమర్రిలోనూ సింగరేణి కార్మికులు విధులకు వెళ్లలేదు. కేకే-5 గనిపై ఐకే సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికలు సమ్మెకు మద్దతు తెలిపారు. కార్మక చట్టాలను బలోపేత చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కరోజు కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో సంస్థకు రూ.76 కోట్ల నష్టం వాటిల్లిందని సమాచారం. సింగరేణి సమ్మె కారణంగా గనుల్లో ఉత్పత్తి నిలిచి పోయింది.

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

- **ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు**
- **జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్**
- **బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్**
- **ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు**
- **పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించిఉంటే హైదరాబాద్‌కు తాగు నీరు సాధించేవాళ్లమన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా,బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదని ఉత్తమ్ పేర్కొన్నారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది

- **వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు**
- **కాలి బూడిదై ఉంటారని వెల్లడి.. కుటుంబాలకు సమాచారం**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఘటనలో బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఖబర్దార్ రసమయి

### కవ్వంపల్లిని కించపరిస్తే సహించం

### రాసలీల రసమయి పోస్టర్ ఆవిష్కరణ




గన్నేరువరం– నేటి ప్రభాత సూర్య:
ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి అనిల్ ఆధ్వర్యంలో రోడ్డుపైన చిత్తశుద్ధి ఉంటే బైకు ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించాలి కానీ ఎమ్మెల్యే కవ్వంపల్లిని కించపరుస్తూ పోస్టర్ ఆవిష్కరిస్తావా నువ్వు ఒక్కటి చేస్తే మేము 100 పోస్టర్ల ఆవిష్కరిస్తాం గన్నేరువరం మండలంలోని అడుగుపెట్ట నియం ఖబర్దార్ అని హెచ్చరిస్తూ మండల కేంద్రంలో బుధవారం రాసలీల రసమయి పోస్టర్ ను కాంగ్రెస్ శ్రేణులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారాన్ని అనుభవించి అనేక మందిని ఇబ్బంది పెట్టి, అభివృద్ధిని మరిచిన నీవు కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శిస్తావా, నీవు స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారు. బైకు ర్యాలీ కాదు ఏదైనా స్వేచ్ఛగా చేసుకో అని చెప్పినప్పటికీ కవ్వంపల్లిని అవమానిస్తూ పోస్టర్ ఆవిష్కరించడం మీ అవివేకానికి నిదర్శనమని ఇకముందు ఇలాగే ప్రవర్తిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, బొడ్డు సునీల్, బద్ధం సంపత్ రెడ్డి, మార్గం మల్లేశం, దొగ్గల ప్రదీప్, నక్క దామోదర్, వెదిరే విజేందర్ , నక్క అంజయ్య అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# సత్వర నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం: డా. రాపాక రమేష్



మందమర్రి నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 9:
మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల వద్ద నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలకు క్షయ వ్యాధి (టీబీ)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల మెడికల్ ఆఫీసర్ డా. రాపాక రమేష్ మాట్లాడుతూ, రెండు వారాలకుపైగా దగ్గుతో బాధపడుతున్నవారిలో క్షయ వ్యాధిని అనుమానించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ నిర్ధారణ పరీక్షలు (తెమడ పరీక్షలు) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ తర్వాత ఉచిత చికిత్స అందించడంతోపాటు, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతి నెలా రూ. 1000 చొప్పున పోషణ భత్యం ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. వ్యాధి వ్యాప్తి మద్యం సేవకులు, పొగాకు వినియోగదారులలో ఎక్కువగా ఉంటుందని, సరైన పోషకాహారంతో రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. శిబిరంలో బీపీ, షుగర్, హెచ్ఐవీ, హెపటైటిస్ బి %ఒ% సి, టీబీ వంటి పరీక్షలు నిర్వహించగా, ఎక్స్‌రే అవసరమైనవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి 102 వాహన ద్వారా తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. విష్ణుతేజ, సరిత, మధుబాబు ( ఎన్ఎసిపి ), శ్రీలత (ఐసీటీసీ కౌన్సిలర్), కళావతి (సూపర్వైజర్), ఎల్. కుమార్ (టీబీ సూపర్వైజర్), ఏఎన్ఎంలు సుశీల, సంధ్యారాణి, మధు, శ్రీధర్, కిరవాణి ( జి ఎన్ ఎం ), లక్ష్మి ( ఓ ఆర్ డబ్ల్యు ), నితిన్ (ఓస్), ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# లేగదూడపై పులి దాడి - ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరిక



మంచిర్యాల జిల్లా నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి కాసిపేట, జూలై 9:
కాసిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు రాజలింగు లేగదూడపై పెద్దపులి దాడి చేసింది. ఈ దాడిలో లేగదూడ మరణించినట్లు బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ తెలిపారు. ఇటీవలి రోజులుగా మండల పరిధిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు గుర్తించామని, ప్రజలు ఒంటరిగా తిరగకుండా వ్యవసాయ పనులకు గుంపులుగా వెళ్లాలని ఆయన సూచించారు. పులి సంచారం గమనించిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రత కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని, వన్యప్రాణుల కాపాడటం తో పాటు మానవుల రక్షణకూ అటవీశాఖ కట్టుబడి ఉందని పూర్ణచందర్ పేర్కొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి: టిడబ్ల్యూజేఎఫ్ వినతి

మంచిర్యాల,నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జూలై 9:



జర్నలిస్టులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ సేవలో తమదైన పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారు తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు వినతిపత్రం అందజేసిన సంఘం ప్రతినిధులు, వర్కింగ్ జర్నలిస్టులకు షరతులు లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ హౌసింగ్ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటి పరిస్థితుల్లో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయి, జర్నలిస్టులకు వాటిని కొనుగోలు చేసే సామర్థ్యం లేకపోయిందని వారు వివరించారు. జర్నలిస్టుల స్థితిగతులు గుర్తించి, ప్రభుత్వం తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడులను రద్దు చేయాలి

గన్నేరువరం– నేటి ప్రభాత సూర్య:
కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. బ్యాంకులు, రైస్ మిల్లులు స్వచ్ఛందంగా బందు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక కోడులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ అప్రెంటిస్, థర్డ్ పార్టీ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనంగా రూ 26 వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులందరికీ నేలకు కనీస పెన్షన్ రూ 9 వేలు ఇవ్వాలన్నారు. ఎన్ పి ఎస్, యుపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలి, స్కీం వర్కర్స్ కి కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్ గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలి, ఉపాధి



హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించి, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజుకు ఒక్కొక్కరికి రూ 600 వేతనంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో సిపిఐ మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం, జిల్లా కౌన్సిల్ మెంబర్ కాంతాల అంజిరెడ్డి, గ్రామ కార్యదర్శి బోయిని మల్లయ్య, నాయకులు కూన ఎల్లయ్య, న్యాత కొమురయ్య, గ్రామ సహాయ కార్యదర్శి బొమ్మకంటి ఆంజనేయులు, కూన మల్లయ్య, నయీమ్, కళ్లెం రవి, జాలి గోపయ్య పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తులకు గడువు 12 వరకు పొడిగింపు

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 9.
రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణకు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7వ తేదీతో ముగిసిపోయింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.

ఇదీ నేపథ్యం...



గతేడాది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించారు. గతేడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరికి ఒక్కొక్కరికి సింగరేణి సంస్థ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసింది. వీరిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా వారికి కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించింది. ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.

# అమ్మ విశ్వజనీనం

### వారి త్యాగాలను వెలకట్టలేము - అల్లం రాజయ్య

నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 9.మామిడిగట్టు (మందమర్రి):
"అమ్మ అనే భావన విశ్వజనీనం. ఆమె త్యాగాలకు ఎటువంటి విలువ కట్టలేం," అని విరసం సభ్యుడు, ప్రముఖ విప్లవ రచయిత అల్లం రాజయ్య అన్నారు. బుధవారం మామిడిగట్టు గ్రామంలో మండల అమృతమ్మ సంతాప సభ జరిగింది. ఆమె ఇటీవలే దేహదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అల్లం రాజయ్య మాట్లాడుతూ, "తెలంగాణ విప్లవోద్యమ సమయంలో అమృతమ్మ వంటి తల్లులు నిర్బంధం, భయాన్ని తట్టుకొని త్యాగాల బాటలో నడిచారు. ఇలాంటి విప్లవ మూర్తుల జీవనాన్ని అర్థం చేసుకోవడం నేటి సమాజానికి ఉన్న కర్తవ్యం," అని అన్నారు. అమృతమ్మ తన కళ్లను దానం చేసి, మరొకరికి చూపును ఇచ్చింది. అంతే కాదు, తన దేహాన్ని కూడా దానం చేసి మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. బీజేపీ క్రమశిక్షణా సంఘం



జాతీయ ఉపాధ్యక్షుడు గోనె శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ, "తన తల్లి నేత్రాలు, దేహం దానం చేయడం అభినందనీయం. ఇది అనేక మందికి స్ఫూర్తిదాయకం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, రచయిత గురిజాల రవీందర్ రావు, మావోయిస్టు పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు బశాత్వాజీ, పౌర హక్కుల సంఘం నేత మాధాన కుమారస్వామి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను లాటరీ ద్వారా కేటాయింపు

మంచిర్యాల జిల్లా నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 9:
క్యాతనపల్లి మున్సిపాలిటీలో బుధవారం 230 డబుల్ బెడ్‌రూమ్ (2%దీ.ఖ%) ఇళ్లను లాటరీ ద్వారా లబ్ధిదారులకు కేటాయించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్కేసిఓఏ క్లబ్లో నిర్వహించారు. మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసులు పర్యవేక్షణలో, మందమర్రి తహసీల్దార్ పి. సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ జి. రాజు, ఇతర అధికారులతో కలిసి లాటరీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ లాటరీని విద్యార్థినుల చేత ముద్రింపజేసి పారదర్శకంగా చేపట్టారు. మొత్తం 286 ఇళ్లలో 230 ఇళ్లు ఈసారి కేటాయించగా, మొదటిగా 13 మంది వికలాంగులకు ప్రాధాన్యత ఇచ్చారు. అనంతరం మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన డబుల్



బెడ్‌రూమ్ హౌసింగ్ పథకం లక్ష్యాన్ని వివరించారు. లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీబీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డ

# సింగరేణి బొగ్గు గనుల్లో విజయవంతమైన దేశవ్యాప్త సమ్మె



మంచిర్యాల జిల్లా మందమర్రి. నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 9:
దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా, మందమర్రి ఏరియాలోని సింగరేణి బొగ్గు గనుల్లోని కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ, టీబీజేకేఎస్ సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలు కార్మికుల మరియు రైతుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్మికుల పని సమయాన్ని 8 గంటల నుంచి 10 గంటలకు పెంచే చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన సమ్మెకు మద్దతు తెలిపి, ఇందులో పాల్గొన్న సింగరేణి కార్మికులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను దెబ్బతీసే చట్టాలు తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండించిన సంఘ నాయకులు, ఈ హక్కుల పరిరక్షణ కోసం కార్మికులంతా ఒకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జడ్పీ హై స్కూల్‌కు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ విరాళం



మంచిర్యాల జిల్లా నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 9.:
రామకృష్ణాపూర్ పరిషత్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, 1990–91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. వారు సుమారు రూ. 30,000 విలువైన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను స్కూల్‌కు విరాళంగా అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మందమర్రి ఎంఈఓ దత్తమూర్తి చేతుల మీదుగా ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ గద్దె రాజు మాట్లాడుతూ, "పూర్వ విద్యార్థుల కలసికట్టుగా విద్యార్థుల భవిష్యత్‌కు చేయూతనివ్వడం అభినందనీయం. ఇది ఇతరులకు కూడా ప్రేరణ కలిగించే చర్య," అని ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



మందమర్రి నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 9.
పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మరణించినట్లు ఎస్సై ఎస్. రాజశేఖర్ తెలిపారు. ప్రమాద వివరాలు: తాండూర్ మండలం, రేచిని గ్రామానికి చెందిన గోమాస తిరుపతి (29), వృత్తిరీత్యా ఆటో డ్రైవర్, తన స్నేహితుడైన గువ్వల కిషోర్‌తో కలిసి ప్రయాణికుల కిరాయి నిమిత్తం మంచిర్యాలకు వెళ్లారు. తిరిగి తేది: 08-07-2025 రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో తమ ఆటోలో తాండూరుకు వస్తుండగా, మార్గమధ్యలో మందమర్రి మండలం అందుగులపేట శివారులో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే, వెనుక నుండి వేగంగా మరియు అజాగ్రత్తగా వచ్చిన ఒక లారీ వారి ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న గోమాస తిరుపతి, గువ్వల కిషోర్‌లకు గాయాలయ్యాయి. తిరుపతికి తీవ్ర గాయాలు కావడంతో, అతడిని వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి కరీంనగర్‌లోని కెల్విన్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు, అనగా 09-07-2025 ఉదయం మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సంఘటనపై మృతుని తమ్ముడైన గోమాస రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్. రాజశేఖర్ తెలిపారు. మృతుని వివరాలు: పేరు: గోమాస తిరుపతి తండ్రి పేరు: బాపు, వయసు: 29 సంవత్సరాలు, కులం: నేతకాని, వృత్తి: ఆటో డ్రైవర్ నివాసం: రేచిని గ్రామం, తాండూర్ మండలం, మంచిర్యాల జిల్లా.

# సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



మంచిర్యాల జిల్లా నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి లక్షెట్టిపేట, జూలై 9:
దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో భాగంగా, బుధవారం లక్షెట్టిపేటలో సిఐటీయూ ఆధ్వర్యంలో విస్తృత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉత్కూర్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు అంగన్వాడి, ఆశా వర్కర్లు, పంచాయతీ ఉద్యోగులు, మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, "సమాన పనికి సమాన వేతనం" విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక హక్కులను కాపాడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని నేతలు హితవు పలికారు.

# హెచ్‌ఎం వేధింపులకు వ్యతిరేకంగా బాలికల ఆందోళన

మంచిర్యాల,నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జూలై 9:



జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో హెడ్‌మాస్టర్ (హెచ్‌ఎం) వేధింపులకు గురవుతున్నట్లు ఆరోపిస్తూ విద్యార్థినులు బుధవారం రోడ్డెక్కారు. "పీవో మేడమ్ రావాలి" అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై కూర్చొని ఆందోళనకు దిగారు. ఇది రెండు రోజుల్లో జరిగిన రెండో ఆందోళన కావడం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యం వల్లే మళ్లీ నిరసనకు దిగాల్సి వచ్చిందని విద్యార్థినులు ఆరోపించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా బాలికల పాఠశాలలో మహిళా హెచ్‌ఎం ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానికులు, తల్లిదండ్రులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల విజ్ఞప్తులపై సంబంధిత అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వెల్లువెత్తుతోంది.

## బీజేపీ సీనియర్ నాయకుడు విఠల్ గౌడ్‌ను పరామర్శించిన రాష్ట్ర నాయకుడు అందే బాబయ్య



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 9):** కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త, మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు లెంక పోతుల విఠల్ గౌడ్‌కు ఇటీవల గొంతు థైరాయిడ్ శస్త్రచికిత్స జరిగిందని సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడానికి షాద్‌నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య వ్యక్తిగతంగా వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన వెంట బీజేపీ జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మోటే శ్రీనివాస్, యువ నాయకులు పసుపుల ప్రశాంత్, రొల్ల రఘురాములు గౌడ్, కేశంపేట మండల అధ్యక్షురాలు రొల్ల రాధిక గౌడ్, సిలివేరు లింగయ్య, పద్మ కృష్ణయ్య, పులిజాల శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, పాండురంగారెడ్డి, కంచుకోట నర్సింలు, వంకడవత్ రెడ్డయ్య నాయక్, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వృద్ధ మహిళ మృతి



**షాద్‌నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 9) :** షాద్ నగర్ రాయికల్ టోల్ గేట్ సమీపంలో జడ్చర్ల నుండి హైదరాబాద్ దిశగా వెళు _న్న గుర్తు తెలియని వాహనం ఒక వృద్ధ మహిళను ఢీకొట్టిన ఘటన మంగళవారం రాత్రి సుమారు 10:55 గంటల సమయంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందినట్టు పోలీసులు వెల్లడించారు.సంఘటన జరిగిన సమయంలో అక్కడి నుంచి వెళ్తున్న ఓ వ్యక్తి, రోడ్డుపక్కన రక్తపు గాయాలతో పడిపోయిన మహిళను గమనించి డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న పెట్రోలింగ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలన జరిపారు. మృతురాలు గుర్తుతెలియని వృద్ధ మహిళగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఆమె వయస్సు సుమారు 60 నుండి 65 సంవత్సరాల మధ్య ఉండవచ్చని అంచనా ఆమె భిక్షాటన చేసే మహిళగా ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి వివరాలు తెలిసినవారు, 87125 68282, 87126 63329. ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు:

## డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ అనే పాటను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**-యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు**

**-యువత అందమైన జీవితాన్ని ప్రారంభించండి**



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జూలై 09):** డింపుల్ డ్రీమ్స్ పథకంపై శ్రీను ముదిరాజు ( రచన) స్వర కల్పన డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ అనే పాటను తెలంగాణ రాష్ట్ర మంత్రి దినసరి అనసూయ ( సీతక్క) చేతుల మీదుగా పాటను (ఆడియో) ఆవిష్కరించారు. బుధవారం ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్మాతకంగా చేపట్టిన డ్రగ్స్ ను నిర్మూలించాలని కార్యక్రమాన్ని తీసుకున్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఆమె సూచించారు. యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకూడదని అన్నారు. జీవితంలో మంచి నిర్ణయాలు తీసుకుని, సమాజానికి మేలు చేసే విధంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ పై పాటను విని నటించిన నటి ,నటులను, సాంకేతిక నిపుణులను అభినందించారు. ఈ పాట ద్వారా మత్తు కు అలవాటు ఉన్న వారందరూ మేల్కోవాలని సూచించారు. మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస గుప్తా, సాయి నగర్ కాలనీ ప్రెసిడెంట్ గౌరోజ్ శ్రీనివాస్ చారి, నక్క బాలరాజ్ యాదవ్, విజయ్ కుమార్, లిఖిత శ్రీ, తేజ శివరాం, హర్షిత్, సందీప్, విష్ణు, దర్శక నిర్మాత శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సర్కారు విధానాలపై సమరభేరి

**-లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి**

**-కార్మికులకు స్వేచ్ఛ కల్పించాలి**

**-కార్మికులకు కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్**

**-సాగర్ రహదారిపై భారీ ర్యాలీ, నిరసన**

**-సమ్మె విజయవంతం**

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి**



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జూలై 09):** . మోడీ ప్రభుత్వ విధానాలపై ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా.. యాచారం మండల కేంద్రంలో సాగర్ రహదారిపై కార్మికులు, భారీ ర్యాలీతో, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం ఈ సమ్మె సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ అధ్యక్షులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసమే, కార్మిక వర్గాన్ని నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని దినాన్ని యధావిధిగా అమలు చేయాలన్నారు. 280 జీవో ని వెంటనే రద్దు చేయాలి. కార్మికులకు కనీస వేతనం 26,వేలు పెంచాలని డిమాండ్ చేశారు. సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలనీ, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తిప్పి కొట్టాలన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయడం వలన ఉద్యోగ భద్రత ఉండదు, జీతం పెంచమని అడిగే హక్కు ఉండదు, కార్మిక సంఘాలన్నీ లేకుండా చేయడమే అని దీని ఉద్దేశం ఉన్నారు. సెలవులు ఉండవు . ఉపాధి అవకాశాలు ఉండవు. అదే తరాల్లో రాష్ట్ర ప్రభుత్వం యధావిధిగా అమలు చేయడం ఆయన తప్పు పట్టారు. కార్మికులందరూ కలిసి కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలన్నారు. సమ్మె విజయవంతం. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి పి బ్రహ్మయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి పెద్దులు, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పిరాటి వెంకటయ్య, భూషణ్, విప్లవ కుమార్, బర్ల మల్లేష్, ఎస్ మౌనిక, ఉడుతల జంగయ్య, లాజర్, శ్రీరాములు, జంగయ్య ఆంజనేయులు, భాస్కర్ గోపాల్, శ్రీశైలం సిహెచ్ సత్యం, అంగన్వాడి అండాలు, భారతమ్మ ,యాదయ్య, వెంకటేష్, రవి, క్రీడ రాములు ,కృష్ణ, నరేందర్, పద్మ ,ఆశ శోభ ,బాలమని, బాలరాజ్, బోడ కృష్ణ ,రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణ అవసరం - కేంద్ర విధానాలపై విమర్శలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 9):** షాద్ నగర్ నియోజకవర్గం లోని చౌదర్‌గూడ మండలం లో దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య విమర్శలు చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

సిపిఐ చౌదర్‌గూడా మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో చౌదర్‌గూడా నుండి కొందుర్గు వరకు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దాదాపు 40 కార్మిక చట్టాలు అమలులో ఉండేవి. వాటిని నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి అమలు చేయాలన్న ప్రయత్నం కార్మిక వర్గాలకు అన్యాయం,అని తెలిపారు.

ఇప్పటికే పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తున్న కేంద్ర ప్రభుత్వం, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు వంటి కీలక సెక్టార్లను కార్పొరేట్ హస్తాలకు అప్పగించడాన్ని ఆయన తప్పుబట్టారు.

కార్మికులకు కనీస వేతనం, వర్కింగ్ అవర్స్, పిఎఫ్, ఈఎస్ఐ వంటి మౌలిక హక్కులు లేకుండా వ్యవస్థ కొనసాగుతున్నదని విమర్శించారు. మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎన్ఆర్ఈజీఏస్) కూడా నిదానంగా నిర్వీర్యం చేస్తోంది, అని తెలిపారు.

రాజకీయంగా కూడా సమాజాన్ని విభజించే విధానాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, ప్రజలు ఈ పరిస్థితులను గుర్తించి ప్రజాహిత వైపు నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భారత ప్రజాస్వామ్యానికి, కార్మిక హక్కులకు మద్దతుగా నడిచే పోరాటమే ఈ సమ్మెకు అసలైన ఉద్దేశం, అని జంగయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో బికెఎంయు జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరేశం, గోపాల్, రమేష్, తిరుమలేష్, రాము, పాపయ్య, సీ.యాదయ్య పాల్గొన్నారు.

## చౌలపల్లిలో గొర్రెల మందపై కుక్కల దాడి - రూ,2 లక్షల నష్టం

**బాధిత రైతును పరామర్శించిన బీజేపీ నాయకుడు అందే బాబయ్య**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 9):** కేశంపేట మండలంలోని చౌలపల్లి గ్రామ శివారులో మంగళవారం అర్ధరాత్రి కుక్కల గుంపు దాడి చేయగా 21 గొర్రెలు మృతిచెందాయి. ఈ ఘటనలో రైతు ఎలిగపల్లి కృష్ణయ్యకు దాదాపు రూ.2 లక్షల నష్టం జరిగింది.

ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య సంఘటనా స్థలానికి చేరుకొని రైతును పరామర్శించారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు పసుపుల ప్రశాంత్, రోళ్ళ రఘురాములు గౌడ్, మండల అధ్యక్షురాలు రోళ్ళ రాధిక గౌడ్ తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా బాబయ్య మాట్లాడుతూ, ఇలాంటి ఘటనల వల్ల రైతులు తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు, పశువైద్య శాఖ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో ఉన్న కోళ్ల ఫారా లో మృతి చెందిన కోళ్లు తిని కుక్కల దాడులకు దారితీస్తున్నాయని, అన్నారు. అలాగే పౌల్ట్రీ యజమానులు చనిపోయిన కోళ్లను బైలర్ లో కాల్చివేయాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## భార్య పిల్లలతో అదృశ్యం - భర్త పోలీసులకు ఫిర్యాదు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 9):** భార్య పిల్లలతో కలిసి అదృశ్యమైపోవడంతో భర్త పోలీసులను ఆశ్రయించాడు. మిడ్జిల్ మండలంలోని దోనూర్ గ్రామానికి చెందిన ఆర్కే శివలింగం (వయస్సు 33), వృత్తి డ్రైవర్, తన భార్య దీపిక గత 8 సంవత్సరాల క్రితం వివాహమై ఇద్దరు సంతానంతో కలిసి జీవిస్తున్నారు. ఇటీవల కుటుంబంతో కలిసి కేశంపేట్ మండలం లేమామిడి గ్రామంలోని వెంకో రిసార్ట్స్ బ్రీడింగ్ ఫాంలో పని చేస్తున్నారు.వారుఅదే ఫాంలోనిగదిలో నివసిస్తున్నారు. జూలై 8వ తేదీ ఉదయం 8 గంటల ప్రాంతంలో దీపికకు ఓ ఫోన్ కాల్ వచ్చింది. శివలింగం ఎవరితో మాట్లాడుతున్నావని అడిగితే, ఆమె "నా ఇష్టం" అని సమాధానమిచ్చిందట. మనసు నొచ్చుకున్న శివలింగం ఆమెపై భౌతిక దాడికి పాల్పడ్డాడు. తరువాత పని నిమిత్తం బయటకు వెళ్లగా, దీపిక పిల్లలతో కలిసి గదిని వదిలి వెళ్లిపోయింది. శివలింగం తిరిగి వచ్చేసరికి వారు అక్కడ లేరు.సమీప వ్యక్తులను విచారించగా, ఆమె తల్లిగారి ఇంటికి వెళ్లిందని చెప్పారు. అయితే, దీపిక తల్లి కి ఫోన్ చేయగా"ఇక్కడ రాలేదు" అని తెలిపారని శివలింగం ఫిర్యాదులో పేర్కొన్నాడు. అన్ని చోట్ల గాలించినా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆయన కేశంపేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగుతోందని సీఐ నరహరి తెలిపారు.

## ఫార్మాసిటీ రైతులకు లాటరీ ద్వారా ప్లాట్ల పంపిణీ: తహసిల్దార్ అయ్యప్ప



**యాచారం నేటి ప్రభాత సూర్య (జులై 09):** మండల పరిధిలో భూములు కోల్పోయిన ఫార్మాసిటీ రైతులకు లాటరీ ద్వారా 181 గజాల ప్లాట్లు పంపిణీ చేసినట్లు యాచారం తహసిల్దార్ అయ్యప్ప ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం 581 మంది రైతులు ఉండగా 340 మంది రైతులు హాజరయ్యారు. కానీ హాజరు కాని వారు 241 మంది రైతులు హాజరు కాలేకపోవడం ప్లాట్లు పంపిణీ చేయలేదు. గురువారం అన్ని గ్రామాల రైతులకు 242,302 గజాలకు డ్రా పద్ధతి ద్వారా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 8 గంటలకు మరియు మధ్యాహ్నం 12 గంటలకు రైతులందరూ సమయానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ, మురళి సీనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగన్నగూడలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 9):** కొందుర్గ్ మండల బీసీ సేన అధ్యక్షుడు ఐలపురం రమేష్ ఆధ్వర్యంలో గంగన్నగూడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ విజయవంతంగా ఏర్పడింది. గ్రామస్థుల సమక్షంలో పార్టీలకు అతీతంగా కమిటీని ఎన్నిక చేశారు.నూతన గ్రామ కమిటీ:అధ్యక్షుడు: నారమోని కృష్ణయ్య యాదవ్ ఉపాధ్యక్షుడు: కుమ్మరి పవన్ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి: గొల్ల నర్సింలు కోశాధికారి: కుర్వ శ్రీను,కార్యదర్శులు: చాకలి హన్మంతు, ఈ సందర్భంగా బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. బీసీలు రాజకీయంగా ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. చౌదరిగూడ మండల అధ్యక్షుడు ప్యాట జయశ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, గంగన్నగూడ మాజీ సర్పంచ్ శేఖర్ యాదవ్, కొందుర్గ్ మహిళ అధ్యక్షురాలు ఈరపురం అనిత శేఖర్ తదితరులు హాజరై బీసీ సేనకు మద్దతు ప్రకటించారు. ప్రతి గ్రామంలో బీసీ సేన కమిటీలు విజయవంతంగా ఏర్పడుతుండటంతో, ప్రజలు పెద్ద ఎత్తున బీసీ సేనలో చేరుతున్నారని కార్యనిర్వాక కార్యదర్శి తెలిపారు.

## ఆరుట్లలో కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలన

**సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి, ఎంపిడిఓ.బాలశంకర్**



**మంచాల -నేటి ప్రభాత సూర్య** మంచాలమండలంఆరుట్ల గ్రామంలో రైతులకోసం సొసైటి బ్యాంక్ స్థలంలో సొసైటిఆధ్వర్యంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులను మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి మంచాల మండలం యంపి డివో అధికారి అన్నారం బాలశంకర్, సొసైటి బ్యాంక్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్‌తో కలిసిపనులను పరిశీలించారు. ఈసందర్భంగా చైర్మెన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ నిర్మాణం పనులు అతిత్వరలో పూర్తి చేసి రైతులు కూరగాయలు అమ్ము కోవటానికి అన్ని వసతులతో అందుబాటులోకి తెస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ముదిరాజ్ ,జిలమోని శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవం



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్** ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం అదేవిధంగా జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నంలో బుధవారం ఘనంగా వీర పట్నం శాఖ మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్లెం సూర్య ప్రకాష్, ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9 నా కేవలం ఐదుగురు తో ప్రారంభం అయి ఈరోజు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది అన్నారు.వీర పట్నం జిల్లా కన్వీనర్ శివ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యంశెట్టి జగదీష్ పటేల్, గుణవంత్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ మైలారం పవన్, నగర కార్యదర్శి రుద్రపల్లి మహేందర్, హైదరాబాద్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నవీన్,హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పుప్పాల ఆదర్శ,అజయ్, జస్వంత్, నవదీప్, కార్తీక్, వంశీ, కార్యకర్త మిత్రులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న డిమాండ్**

**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 9)**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ఇబ్రహీంపట్నంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో సాగర్ హదారిపై బుధవారం కార్మికులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. సమ్మెకు ప్రజాసంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దుచేయాలన్నారు. 12 గంటల పని దినాలు పనిచేసే ఆలోచనను తక్షణమే విరమించుకోవాలి. కార్మిక హక్కులను కాలరాసే విధంగా బిజెపి ప్రభుత్వం పునుకుందన్నారు. కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. అనేక పోరాటాల ఫలితంగా మే డేస్ఫూర్తితో 8 గంటల పని దినం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. పెట్టుబడిదారుల కోసం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికుల నుంచి శ్రమదోపిడి చేయడం కోసమే ఈ పని గంటలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటి వరకు 29 కార్మిక చట్టాలను పోరాడి సాధించుకుంటే వాటిని కాలరాస్తూ మోదీ తీసుకొస్తున్న 4 లేబర్ కోడ్ లు కార్మిక నడ్డి విరిసేందుకేనని విమర్శించారు. లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఎలాంటి హక్కు ఉండయన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్, పిఎఫ్ తో పాటు కనీస సౌకర్యాలు కల్పించేది లేబర్ కోడ్ లలో లేవన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లు యాజమాన్యాలకు అనుకూలమైనదన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువస్తున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. 8 గంటల పని దినాన్ని కేంద్ర ప్రభుత్వం 12 గంటల అమలు చేయాలని ఆలోచన విరమించుకోవాలన్నారు. 10 గంటల పని దినాలను అమలుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 282 జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. 8గంటల పని దీనిని కొనసాగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వాలను హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎల్లేశ, బుగ్గ రాములు, ప్రజాసంఘాల నాయకులు సామేల్, జంగయ్య, జగన్, విజయమ్మ, వెంకటేష్, ముసలయ్య, పురుషోత్తం, శంకర్, ఆనంద్, గణేష్, వీరేష్, నరసింహ, వంశీ, తరంగ్, కార్మికులు లక్ష్మయ్య, బేబీ, యాదయ్య, రాధా, జయమ్మ, చంద్రకళ, మన్నెమ్మ, దేవదాస్, సత్యనారాయణ, శ్రీకాంత్, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784


## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ధర్నా



**చెన్నూరు. నెటి ప్రభాతా సూర్య ప్రతినిధి, జూలై 9:** ప్రేమలో మోసపోయిన ఒక యువతి తన న్యాయం కోసం ప్రియుడి ఇంటి ముందు ధర్నాకు దిగిన ఘటన చెన్నూరు పట్టణంలో కలకలం రేపింది. పది సంవత్సరాలుగా ఓ యువకుడు తనతో ప్రేమలో ఉన్నాడని, 2022లో తనను వివాహం చేసుకున్నాడని, అనంతరం తాను గర్భవతిగా కూడా అయినట్టు ఆమె ఆరోపించింది. ఇప్పుడు ఆ యువకుడు వేరే పెళ్లి చేసుకొని తాను భార్యనని అంగీకరించకపోవడంతో, తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత యువతి అతని ఇంటి ఎదుట ధర్నా చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇరువర్గాలను శాంతింపజేసేందుకు పోలీసులు అక్కడికి చేరుకుని చర్చలు జరిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి

### కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు నేటి ప్రభాత సూర్య జూలై 09:** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్పోరేట్ సామాజిక బాధ్యత నిధులు (సిఎస్ఆర్ ఫండ్స్) మంజూరు చేయాలని కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని కార్యాలయంలో కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాలు సమకూర్చడానికి కార్పోరేట్ సామాజిక బాధ్యత నిధులు విడుదల చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చర్చించారు. కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తరఫున నిధుల మంజూరుకు సంబంధించి అంచనాల నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు ఎంపీ స్పష్టం చేశారు. త్వరలో జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సంబంధిత అధికారులను కలిసి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల సమీక్షా సమావేశం



**మంచిర్యాల జిల్లా నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 9:** హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఈ రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారు, మాన్యులు అనీల్ కుమార్ యాదవ్ ఎంపీ గారు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పార్లమెంటరీ నియోజకవర్గ నాయకులు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్లు, సీనియర్ నేతలు, యువజన నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో పార్టీ బలోపేతం, సామాజిక సమీకరణాలు, వివిధ వర్గాల చేర్పు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అలాగే, తాజా రాజకీయ పరిణామాలు, స్థానిక సమస్యలు, కార్యకర్తల అభిప్రాయాలు మరియు రాబోయే కార్యాచరణపై దృష్టి సారించారు. నియోజకవర్గ స్థాయిలో సమన్వయంతో పని చేస్తూ పార్టీ నిర్మాణాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు

**గన్నేరువరం- నేటి ప్రభాత సూర్య:**



నిషేధిత గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని గన్నేరువరంలో పోలీసులు బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కిరాణాషాపులు , పార్సిల్ కార్యాలయాలు, పాన్ షాపులు, హాస్టళ్లు, అనుమానిత ఇళ్ళలో ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హాండ్లర్ కానిస్టేబుల్ జి మురళి , పిసి లు సతీష్, అంజయ్యలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉన్న, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్న, వెంటనే డయల్ 100 కు కాల్ చేసి, పోలీసులకు తెలుపాలని సూచించారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**తుర్కయంజాల్ - ప్రభాత సూర్య**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని నినదించిన కార్మిక వర్గం. పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్ ల పిలుపుమేరకు బుధవారం దేశ వ్యాప్త సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో విజయవంతమైంది. మొదటగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి వందలాది మంది కార్మికులతో నాగార్జునసాగర్ రహదారిపై పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సాగర్ రహదారిపై అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు.

అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ మున్సిపల్ నాయకులు ఎం. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్న సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మర్చి సంపన్న వర్గాల ప్రయోజనాలకు ఊడిగం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి వాటిని అమలు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. లేబర్ కోడ్ లు గనుక అమలు అయితే దేశంలోని కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా మార్చడమేననీ అన్నారు. దేశంలో రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా వివిధ రంగాల కార్మికులు కనీస వేతనాలు రూ. 26వేలు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలని అమలు పెద్ద ఎత్తున పోరాడుతుంటే మరోవైపున బిజెపి ప్రభుత్వం మాత్రం కార్మికుల పని గంటల మీద కనీస వేతనాల చట్టం మీద ఇతర చట్టబద్ధమైన సౌకర్యాల మీద తీవ్రమైన దాడి చేస్తూ పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలమైన విధానాలను తీసుకురావడం విడ్డూరమని అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాలలో ఎక్కడ ఉద్యోగాలు ఇచ్చింది లేదన్నారు. లేబర్ కోడ్ ల అమలులో భాగంగా రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 8 గంటల నుండి 12 గంటలు పని చేసేందుకు యాజమాన్యాలకు ఉపయోగపడే పద్ధతుల్లో ఇటీవల జీవో నెంబర్ 282 ను తీసుకురావడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే కార్మికుల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్మికులు నిర్వహిస్తున్న ఈ సమ్మెకు సంఘీభావంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్,




ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బావికాడి శంకర్, ఆల్ ఇండియా లాయర్ యూనియన్ రంగారెడ్డి జిల్లా నాయకులు కే. అరుణ్ కుమార్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఏ భాస్కర్ రెడ్డి, పీ. జంగయ్య లు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ నాయకులు జె ఆశీర్వాదం, ఐ భాస్కర్, కే. శారద, బి. శంకరయ్య, పి .శ్రీనివాసులు,మాధవరెడ్డి,సత్యం, జాఫర్ భాయ్, సాయి, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మేతరి దాసు, శీలం నగేష్ లతోపాటు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం సమర్పించిన ఆర్ఎంపి, పిఎంపిలు

### మందమర్రి వైద్యులపై దాడులను ఆపాలని విజ్ఞప్తి

**మందమర్రి, నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జూలై 9.** రాష్ట్రంలోని అనుభవవైద్యులపై జరుగుతున్న దాడులను ఆపాలని కోరుతూ, ఆర్ఎంపి మరియు పిఎంపి వైద్యులు బుధవారం మంత్రివర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామిని కలిశారు. సోమాజిగూడలో కార్మికశాఖ మరియు మైనింగ్ శాఖ మంత్రిగా పనిచేస్తున్న వివేక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైద్యులు ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. మందమర్రిలో ఇటీవల జరిగిన దాడుల వివరాలు మంత్రికి తెలియజేశారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. చొప్పరి శంకర్ ముదిరాజు (తెలంగాణ రాష్ట్ర అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షులు), డా. గాదాసు శంకరయ్య (రాష్ట్ర కార్యదర్శి), డా. రంగు రవీందర్ (సంయుక్త కార్య



దర్శి), డా. లెక్కల నాగేష్ (రాష్ట్ర కోశాధికారి), డా. కట్ల శ్రీనివాస్ (మందమర్రి పట్టణ అధ్యక్షుడు), డా. గోనె గోవర్ధన్ (గౌరవ అధ్యక్షుడు), మంద తిరుమల (వర్కింగ్ ప్రెసిడెంట్), డా. గాజుల శంకర్ (ప్రధాన కార్యదర్శి), డా. చింతల పోశం (ఉపాధ్యక్షుడు), డా. అడ్డూరి సాంబమూర్తి. జోగ్రిగల రవి. తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పి ఆర్ సి వెంటనే అమలు చేయాలి

### టిఎస్ యుటిఎఫ్ డిమాండ్



**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య (జూన్ 9)** టీఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. బీఈడీ అర్హత కలిగిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు కూడా పి ఎస్ హెచ్ ఎం ప్రమోషన్‌లకు అర్హత కల్పించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యా



యులకు పాత పెన్షన్ అమలు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయుటకు, విద్యార్థుల సంఖ్య పెంపొందించుటకు పాఠశాలల్లో తగు మౌలిక సౌదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీదేడు, గడియ గౌరారం, చింతపల్లి, కుర్మేడ్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలువేరు నారాయణ, ముసుగు ఆనంద్ బాబు, జిల్లా నాయకులు గనిమల్ల శ్రీరాములు, గోన దేవకుమార్, మండల సీనియర్ నాయకులు ఇరిగి స్వామి, కే మోహన్, వై శ్రీరాములు , ఈ. హనుమంతు, కే. చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టంను మరిచిన ఫీజుల మోత




### ప్రైవేట్ పుస్తకాల దందాను అరికట్టడంలో విఫలమైన విద్యాశాఖ అధికారులు

### రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్

**కడప నేటి ప్రభాత సూర్య జులై 9** కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్ వద్ద విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షకు రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి మద్దతు పలికారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తూ ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా ప్రైవేట్ పాఠశాలలకు అనుమతిలిస్తూ గవర్నమెంట్ విద్యాసంస్థలను మూయించే విధంగా తయారవుతున్న విద్యాశాఖ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లు అనుమతులు లేకుండా సందు గొంతులో సరైన వసతులు లేకుండా ఇరుకు బిల్డింగ్లలో విద్యను వ్యాపారం చేస్తూ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, బెల్టులు అమ్ముకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న విద్యాసంస్థలు ప్రైవేట్ పుస్తకాల పబ్లిషర్స్ తో చేతులు కలిపి కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలతో రాజీ కుదుర్చుకొని విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క శ్రమను దోపిడీ చేస్తున్నారు. ఈ పుస్తకాలకు ఎటువంటి ఎమ్మార్పీ ధర నిర్ణయించకుండా వారు విద్యను అంగట్లో సరుకు లాగా అమ్ముకుంటున్నారని వాపోయారు. ఒకటో తరగతి విద్యార్థికి దాదాపుగా 6000 నుండి 8 వేల రూపాయలు పాఠ్యపుస్తకాలు ఖర్చు చేయాల్సింది వస్తుందని తెలియజేశారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫీజు 70000 పుస్తకాలు ఫీజు 15000 అమ్ముకుంటున్న పరిస్థితి దాపురమైందన్నారు. సిగ్గుచేటు విషయం ఏమిటంటే అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్లే క్లాస్ బుక్స్ కి ఫీజుకి దాదాపు సగటు విద్యార్థికి 30 వేల రూపాయలు వసూలు చేస్తూ ఉంటే విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి అంటే ఏమిటో అర్థం చేసుకోవచ్చు కానీ నేడు కూటమి ప్రభుత్వంలో విద్యను వ్యాపారంగా మలుచుకొని ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు ఫీజు నియంత్రణ చట్టం అమలు పరచకుండా వారి యొక్క స్వలాభం కోసం పాటుపడుతుంది అలాగే ఏ ఒక్క పాఠశాలలకు కళాశాలలకు క్రీడా మైదానం గాని పార్కింగ్ ప్లేస్ గాని ఫైర్ సేఫ్టీ గాని సానిటరీ సర్టిఫికెట్, లైబ్రరీ గాని ఎక్కడ లేవంటే చాలా ఆశ్చర్యం కలుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు అడ్మిషన్ పేరుతో పాటు ట్యూషన్ ఫీజు స్టేషనరీ ఫీజులు స్కూల్ డెవలప్మెంట్ ఫీజులు బిల్డింగ్ ఫీజులు కంప్యూటర్ ఫీజులు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫీజులు లైబ్రరీ లైబ్రరీ ఫీజులు ఫర్నిచర్ ఫీజులు స్మార్ట్ క్లాస్ ఫీజులు ఇలా ఫీజు లడ్డు మూత మూవ్ ఇస్తే చీటి పాట పాడినట్లు విద్యార్థులు తల్లిదండ్రులను విక్కిరిబిక చేస్తున్న కూడా ఈ యొక్క విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరు చాలా ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం , రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి బాబు, రాష్ట్ర ఉపారాధ్యక్షుడు హేమ సుందర్ రాజు,బీసీ సంక్షేమ సంఘం చేనేత విభాగం అధ్యకుడు వీరాబాస్కర్,వెంకటస్వామి,యువజన అధ్యలు రామంజనేయులు, పవన్ కుమార్ మనీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### వికసిత ఫౌండేషన్ ఛైర్మన్ లక్ష్మి దేవి

**కడప నేటి ప్రభాత సూర్య జూలై 9 :** మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా మారితే, కుటుంబం, సమాజం, దేశం కూడా అభివృద్ధి బాటలో నడుస్తుందని వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి అన్నారు. కడపలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. కడప నగరం బాలాజీ నగర్ లోని యూత్ హాస్టల్ బిల్డింగ్ నందు వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుపని శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక మహిళ తనకవసరమైన పనిని నేర్చుకుని ఉపాధి పొందగలగడం అనేది ఆమెకు నమ్మకం, గౌరవం, భద్రతనిస్తుందన్నారు. ఈ ఉచిత కుట్టుపని శిక్షణ కార్యక్రమంలో 18 ఏళ్ల వయసు నుండి 36 వయసు మధ్యగల మహిళలు ఎవరైనా రిజిస్టర్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ శిక్షణలో పాల్గొనదలచినవారు ముందుగా తమ వివరాలను సెల్ నెంబర్లు 8317594231, 9966448383 లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

## అధ్యాపకులకు అభినందనలు



**ప్రొద్దుటూరు నేటి ప్రభాత సూర్య జూలై 9:** డాక్టరేట్ పొందిన అధ్యాపకులకు అభినందించిన జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ. గణిత శాస్త్రం విభాగంలో గోంగిలి రెడ్డి సుదర్శన్ రెడ్డి, క్రీడా వ్యాయామ విభాగంలో నంద్యాల రఘునాథరెడ్డి లకు రాయలసీమ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొంది ప్రొద్దుటూరుకే వన్నె తెచ్చిన వీరికి స్థానిక విజ్ఞాన్ మహిళ కళాశాల కార్యాలయంలో దుశ్శాలవాలతో కప్పి మెమొంట్ ఇచ్చి అభినందించిన జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి, భవిష్యత్తులో వీరు అత్యున్నత శిఖరాల చేరుకొని మరిన్ని సత్కారాలు పొందాలని, ఇంకా మరిన్ని గౌరవప్రదమైన మన్ననలు పొంది పొద్దుటూరుకు మరింత మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు కుడా మంచి భవిష్యత్తు ఇవ్వాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, నాగ రాజు, భాస్కర్, దేవానంద్, హరినాథ్, లక్ష్మిరెడ్డి బిసి నాయకులు కృష్ణయ్య యాదవ్, శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం మానుకోవాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక

### రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి

**కడప నేటి ప్రభాత సూర్య జులై 9**



కడపలోని డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకుని వర్శిటీకి తక్షణమే కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతులు లభించేలా చూడాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఈ సందర్భంగా కడప నగర శివార్ల లోని డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీలో విద్యార్థులు చేస్తున ఆందోళనకు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కడపలో మాజీ సీఎం వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశారన్నారు. 2020లో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఆకాంక్షిస్తూ డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా ఈ యూనివర్శిటీకి శాశ్వత భవనాలు ఉండాలన్న ఉద్దేశ్యంతో పెండ్లిమర్రి మండలం గం గన్నపల్లె వద్ద స్థలాన్ని కేటాయించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ పేరు ఉందని భావిస్తూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అనుమతులు మంజూరు చేయడం లేదన్నారు. ఇక్కడ వర్శిటీకి తాత్కాలిక వీసీ, రిజిస్ట్రార్, లెక్చరర్ లేరన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 138 మందిని రిక్రూట్ జారీ చేసిన జీఓను కోర్టులో వేసి స్టే తీసుకు రావడం దారుణమన్నారు. రాష్ట్రంలో సగం యూనివర్శిటీలకు వీసీలను నియమించుకోలేని స్థితిలో విద్యాశాఖ ఉందన్నారు. ఇప్పటికైనా వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల తెలియజేస్తున్నట్లు ఆయా అంశాలను ప్రభుత్వం పట్టించుకోకపోయినా, యూనివర్శిటీని రద్దు చేసినా, ఇక్కడినుంచి తరలించినా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతోపాటు, రాయలసీమ రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య


# చింతపల్లి సాయి సన్నిధిలో నేడు గురు పౌర్ణమి వేడుకలు



**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య**

నేడు10 వతేది గురువారం గురుపౌర్ణమి సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న సాయిసన్నిధిలో విశేష కార్యక్రమాలు జరుగుతాయని చింతపల్లి సాయి సన్నిధి ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి ధనుంజయ తెలిపారు. దయం 9.30 ని.లకు చింతపల్లి చౌరస్తా నుండి సాయిసన్నిధి వరకు "సాయిభక్త లెండి భగీచాయాత్ర" (భక్తులచే పూలబుట్టలతో శోభాయాత్ర), ంధ్యాహ్నం 1 గంటల నుండి బాబావారికి "కోటి పుష్పయాగం",రాత్రి 7.30ని.లకు ఆలయంలో "సాయినాథుని పల్లకీ సేవ" కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి బాబా ఆశీస్సులు పొంది కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమాలు హిందూధర్మం మరియు భక్తి టి.వి. లలో ప్రత్యక్షప్రసారం చేయబడతాయని సాయిసన్నిధి చైర్మన్ మంచిగంటి ధనంజయ తెలిపారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ధర్నా



**చెన్నూరు. నెటి ప్రభాతా సూర్య ప్రతినిధి, జూలై 9:**

ప్రేమలో మోసపోయిన ఒక యువతి తన న్యాయం కోసం ప్రియుడి ఇంటి ముందు ధర్నాకు దిగిన ఘటన చెన్నూరు పట్టణంలో కలకలం రేపింది.పది సంవత్సరాలుగా ఓ యువకుడు తనతో ప్రేమలో ఉన్నాడని, 2022లో తనను వివాహం చేసుకున్నాడని, అనంతరం తాను గర్భవతిగా కూడా అయినట్టు ఆమె ఆరోపించింది. ఇప్పుడు ఆ యువకుడు వేరే పెళ్లి చేసుకొని తాను భార్యనని అంగీకరించకపోవడంతో, తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత యువతి అతని ఇంటి ఎదుట ధర్నా చేపట్టింది.ఈ నేపథ్యంలో ఇరువర్గాలను శాంతింపజేసేందుకు పోలీసులు అక్కడికి చేరుకుని చర్చలు జరిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి

**కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు నేటి ప్రభాత సూర్య జూలై 09:**

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు (సిఎస్ఆర్ ఫండ్స్) మంజూరు చేయాలని కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని కార్యాలయంలో కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాలు సమకూర్చడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు విడుదల చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చర్చించారు. కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తరపున నిధుల మంజూరుకు సంబంధించి అంచనాల నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు ఎంపీ స్పష్టం చేశారు. త్వరలో జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సంబంధిత అధికారులను కలిసి విధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి




**పల్లా నరసింహ్మారెడ్డి**

**దేవరకొండ- నేటి ప్రభాత సూర్య**

కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దేవరకొండ నియోజకవర్గం కేంద్రంలో సిపిఐ ప్రజా సంఘాలు, ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించి దేవరకొండ బస్టాండ్ వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పల్ల నర్సింహ్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను 29 కార్మిక చట్టాలను పూర్తిగా తొలగించి నాలుగు కోడులుగా తీసుకువచ్చిందని ఇది కార్మికులకు పూర్తిగా వ్యతిరేకమని, భారతదేశానికి స్వాతంత్రము రాకపూర్వమే 1926 కార్మిక సంఘాలు పెట్టుకునే చట్టం సాధించుకోవడం జరిగిందన్నారు. 1936 వేతనాలు చెల్లింపుల చట్టం 1948 కనీస వేతనాల చట్టం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు ఉరితాడులాగా చేశారని ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి రైల్వే డిఫెన్స్ ఇస్రో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లాంటి సంస్థలను ఆదానీ అంబానీ లాంటి బడా కార్పొరేట్ శక్తులకు అప్పచెబుతున్నారని అన్నారు.కనీస వేతన చట్టాలు అమలు చేయకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా దేశంలో 40 మూడు కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని వారికి సామాజిక భద్రత సంక్షేమ చట్టాలు లేవని నరేంద్ర




మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధా నాల పైన మున్ముందు మరింత పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల మల్ల ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, ఉప్పునూతల వెంకటయ్య, గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, కుంభం జయరాములు, జూలూరి వెంకట రాములు, పళ్ళ రంగారెడ్డి ,మైనుద్దీన్, నీల వెంకటయ్య, జూలూరు జ్యోతిబసు, అలమూరు మల్లయ్య, రామేశ్వరమ్మ, శారద, దేవరాజ్,వీరయ్య, వెంగలయ్య, మహేష్, హరి చరణ్ రెడ్డి, గోవర్ధన్, యాదయ్య, అయోధ్య, వెంకటమ్మ,శివకుమార్, అరవిందు, ప్రసాదు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తులకు గడువు 12 వరకు పొడిగింపు

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 9.**

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ కు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7వ తేదీతో ముగిసి పోయింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.

**ఇదీ నేపథ్యం...**

గతేడాది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి



భట్టి విక్రమార్క మల్లు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించారు. గతేడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరికి ఒక్కొక్కరికి సింగరేణి సంస్థ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసింది. వీరిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా వారికి కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించింది. ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.

# అమ్మ విశ్వజనీనం




**వారి త్యాగాలను వెలకట్టలేము - అల్లం రాజయ్య**

**నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 9.మామిడిగట్టు (మందమర్రి):**

"అమ్మ అనే భావన విశ్వజనీనం. ఆమె త్యాగాలకు ఎటు వంటి విలువ కట్టలేం," అని విరసం సభ్యుడు, ప్రముఖ విప్లవ రచయిత అల్లం రాజయ్య అన్నారు. బుధవారం మామిడిగట్టు గ్రామంలో మండల అమృతమ్మ సంతాప సభ జరిగింది. ఆమె ఇటీవలే దేహదానం చేశారు. ఈ కార్యక్ర మాన్ని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

అల్లం రాజయ్య మాట్లాడుతూ, "తెలంగాణ విప్లవోద్యమ సమయంలో అమృతమ్మ వంటి తల్లులు నిర్బంధం, భయాన్ని తట్టుకొని త్యాగాల బాటలో నడిచారు. ఇలాంటి విప్లవ మూర్తుల జీవనాన్ని అర్థం చేసుకోవడం నేటి సమా జానికి ఉన్న కర్తవ్యం," అని అన్నారు. అమృతమ్మ తన కళ్లను దానం చేసి, మరొకరికి చూపును ఇచ్చింది. అంతే కాదు, తన దేహాన్ని కూడా దానం చేసి మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు.బీజేపీ క్రమశిక్షణా సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గోనె శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ, "తన తల్లి నేత్రాలు, దేహం దానం చేయడం అభినందనీయం. ఇది అనేక మందికి స్ఫూర్తిదాయకం," అని అన్నారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, రచయిత గురిజాల రవీందర్ రావు, మావోయిస్టు పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు బశాత్వాజీ, పౌర హక్కుల సంఘం నేత మాధాన కుమారస్వామి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రొట్టెలు వదిలిన ఎమ్మెల్యే



**కడప నేటి ప్రభాత సూర్య జూలై 9:**

కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి రెడ్డి బుధవారం రాత్రి కడప నగరంలోని 36వ డివిజన్ బళ్లారి రోడ్డులో ఉన్న విశ్వభారతి స్కూల్ దగ్గర నిర్వహించిన సయ్యద్ శేక్షావలి ఖాద్రీ చిస్తీ, సయ్యద్ షాషావలి ఖాద్రి చిస్తీ మొహర్రం రొట్టెలు వదులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మొహర్రం పండుగ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి శుభాకాంక్షలు పంచుకుంటూ, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మాధవి రెడ్డి ఆకాంక్షించారు.

# ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరుని వివరించిన ఎమ్మెల్యే



**కడప నేటి ప్రభాత సూర్య జూలై 9:**

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కడప నగరంలోని 36 డివిజన్ సంఘం ఫంక్షన్ (జగడం పల్లి ) ప్రాంతంలో విజయవంతంగా నిర్వహించబడింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా, ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధి లక్ష్యాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను నేరుగా విని పరిష్కారానికి కృషి చేస్తూనే, ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్న అవగాహన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ %ఌ% బూత్ ఇంచార్జ్లు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం మానుకోవాలి

**రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి**

**కడప నేటి ప్రభాత సూర్య జూలై 9**

కడపలోని డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకుని వర్సిటీకి తక్షణమే కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతులు లభించేలా చూడాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఈ సందర్భం గా కడప నగర శివార్ల లోని డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీలో విద్యార్థులు చేస్తున ఆందోళనకు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కడపలో మాజీ సీఎం వైఎస్జగన్ మోహన్‌రెడ్డి డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశారన్నారు. 2020లో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఆకాంక్షిస్తూ డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా ఈ యూనివర్శిటీకి శాశ్వత భవనాలు ఉండాలన్న ఉద్దేశ్యంతో పెండ్లిమర్రి మండలం గం గన్నపల్లె వద్ద స్థలాన్ని కేటాయించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ పేరు ఉందని భావిస్తూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అనుమతులు మంజూరు చేయడం లేదన్నారు.ఇక్కడ వర్శిటీకి తాత్కాలిక వీసీ, రిజిస్ట్రార్, లెక్చరర్ లేరన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 138 మందిని రిక్రూట్ జారీ చేసిన జీఓను కోర్టులో వేసి స్టే తీసుకు రావడం దారుణమన్నారు. రాష్ట్రంలో సగం యూనివర్శిటీలకు వీసీలను నియమించుకోలేని స్థితిలో విద్యాశాఖ ఉందన్నారు. ఇప్పటికైనా వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల తెలియజేస్తున్నట్లు ఆయా అంశాలను ప్రభుత్వం పట్టించుకోకపోయినా, యూనివర్శిటీని రద్దు చేసినా, ఇక్కడినుంచి తరలించినా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతోపాటు, రాయలసీమ రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు.

# నేడు గురు పూర్ణిమ

**వ్యాసుని పూజిస్తే అనుగ్రహిస్తాడు ఈ కథే ఉదాహరణ**

సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కింది. పూర్వ కాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుంచి విద్యా బుద్ధులు నేర్చుకునేవారు. ఆశ్రమంలోనే ఆయనతోపాటు నివశించేవారు.ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపూర్ణిమ' 'వ్యాసపూర్ణిమ' అని అంటారు. ఈ రోజున గురువులను పూజించి , గౌరవిస్తారు. గురు పూర్ణిమ రోజునే వ్యాసమహర్షి జన్మించినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినాన్ని ఒక మహాపర్వ దినంగా జరుపుకోవడం తరతరాలుగా కొనసాగుతోంది. ఈ రోజున గురు భగవానుడిని , వ్యాస మహర్షిని పూజించే వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయి. 'గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః గురు స్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః' గురు పౌర్ణమి చాతుర్మాస దీక్ష ప్రారంభ సమయంలో వస్తుంది. యతులు ఎక్కడకీ వెళ్లకుండా ఒకచోట ఉండి జ్ఞానబోధ చేసే సమయమే ఈ చాతుర్మాసం. ఈ కాలంలోని తొలి పౌర్ణమి గురుపౌర్ణమి. అంటే తమకు సమీపంగా నివసిస్తున్న తపస్సంపన్నులను సమీపించి , పూజించి , జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురుపౌర్ణమి భూమికగా నిలుస్తుంది. గురుపూజ శ్రేష్ఠమైంది. దీని వెనుక ఒక విశిష్టత దాగి ఉంది.

**పురాణాల కథనం ప్రకారం**

పూర్వం వారణాసిలో బీద బ్రాహ్మణ దంపతులు నివాసం ఉండేవారు. ఆ బ్రాహ్మణుని పేరు వేదనిధి. ఆయన సతీమణి పేరు వేదవతి. ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక చింతన , భక్తి జ్ఞానం కలిగి జీవించే ఈ దంపతులకు సంతానం లేదు. ఎన్ని నోములు నోచి , వ్రతాలు చేసినా ఫలితం లేకపోయింది. ఇదే సమయంలో వారణాసిలో ఉండే వ్యాసభగవానుడు రోజూ మధ్యాహ్న సమయంలో రహస్యంగా గంగానదికి స్నానానికి వస్తూ ఉంటారని తెలుసుకున్న వేదనిధి ఎలాగైనా ఆయన దర్శించుకోవాలని భావించాడు. ఆ రోజు నుంచి వ్యాసుడి కోసం వేయికళ్లతో వెతకడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలో ఒకరోజు భిక్షువు రూపంలో చేతిలో దండం , కమండలం ధరించిన వ్యక్తిని చూసిన వేదనిధి వెంటనే అతడి పాదాలపై పడి నమస్కరించాడు. ఆ భిక్షువు మాత్రం కసురుకున్నా సరే పట్టిన పాదాలను మాత్రం విడవకుండా 'మహానుభావా తమరు సాక్షాత్తు వ్యాస భగవానులని నేను గ్రహించాను. కాబట్టి మిమ్మల్ని శరణు పొందగోరు చున్నాను' అని అంటాడు. ఆ మాటలకు ఖంగుతిన్న ఆ సన్యాసి గంగానది ఒడ్డున నలుదిశలా చూస్తూ , ఎవరైనా తనను చూస్తున్నారేమోనని పరికించాడు. వెంటనే వేదనిధిని ఆప్యాయంగా పైకిలేపి ఏమి కావాలో కోరుకోమంటారు. రేపు నా తండ్రి పితృకార్యం , దానికి తమరు బ్రాహ్మణార్థమై అతిథిగా మా ఇంటికి తప్పక విచ్చేయాలని వేడుకుంటాడు. వేదనిధి ఆహ్వానాన్ని మన్నించి మహర్షి దీనికి అంగీకరిస్తాడు. దీంతో సంతోషంగా ఇంటికి చేరుకున్న వేదనిధి తన సతీమణికి గంగానదీతీరంలో జరిగిన వృత్తాంతమంతా వివరించాడు. ఇచ్చిన మాట ప్రకారం మర్నాడు ఉదయమే వారి ఇంటికి విచ్చేసిన వ్యాసభగవానుడిని ఆ దంపతులు సాదరంగా లోనికి ఆహ్వానించి అతిథి సత్కారాలు చేసి పూజించారు. అనంతరం దేవతార్చనకు తులసీదళాలు , పువ్వులను సిద్ధం చేసి , శ్రాద్ధవిధులను విధి విధానంగా నిర్వహించి , అనంతరం వ్యాస భగవానునికి సాష్టాంగ నమస్కారం చేశారు. వారి ఆతిథ్యానికి సంతుష్టుడైన ఆయన వారికి ఏ వరం కావాలో కోరుకోమన్నారు.

స్వామి ఎన్ని నోములు , వ్రతాలు చేసినా సంతానభాగ్యం మాత్రం లేదని , ఆ వరాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. వారు కోరుకున్న వరాన్ని అనుగ్రహించిన మహర్షి త్వరలోనే తేజోవంతులు , ఐశ్వర్యవంతులైన పది మంది పుత్రులు జన్మిస్తారని ఆశీర్వదించాడు. వ్యాసుడి అనుగ్రహంతో వేదనిధి , వేదవతి సంతానయోగం లభించింది. సుఖసంతోషాలతో జీవిత చరమాంకంలో విష్ణుసాయు

# గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్

## విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు

టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్'అని నవ్వులు పూయించాడు. ప్రస్తుతం కోహ్లీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఐపీఎల్ 2025 సీజన్ సందర్భంగా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటకు ముందు ఆకస్మాత్తుగా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన వారం వ్యవధిలోనే కోహ్లీ తన నిర్ణయాన్ని ప్రకటించడంతో అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి.కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే శుభ్‌మన్ గిల్ సారథ్యంలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. కోహ్లీ లేని లోటును గిల్ తన బ్యాటింగ్‌తో భర్తీ చేశాడు. దాంతో తొలి టెస్ట్‌లో ఓడిన టీమిండియా.. రెండో మ్యాచ్‌లో చారిత్రాత్మక విజయాన్నందుకుంది. తాజాగా టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ ఫౌండేషన్ యూవీకెన్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి విరాట్ కోహ్లీ ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. అతనితో పాటు ఈ కార్యక్రమానికి క్రిస్ గేల్, ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న టీమిండియా ఆటగాళ్లు, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, దిగ్గజ ఆటగాళ్లు రవి శాస్త్రి, సచిన్ టెండూల్కర్, కెవిన్ పీటర్సన్, బ్రియన్ లారా, ఆశిష్ నెహ్రాలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోస్ట్ గౌరవ్ కపూర్.. విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. మైదానంలో విరాట్ కోహ్లీని ప్రతీ ఒక్కరు మిస్సవుతున్నారని, రిటైర్మెంట్ ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించాడు. అందుకు కోహ్లీ సరదా వ్యాఖ్యలతో నవ్వులు పూయించాడు. 'రెండు రోజుల క్రితమే నా గడ్డానికి కలర్ వేసుకున్నాను. ఇంకేం ఆడమంటావ్. ప్రతీ నాలుగు రోజులకు ఒకసారి గెడ్డానికి రంగు వేసుకోవాల్సి వచ్చిందంటే.. ఆటకు వీడ్కోలు పలకాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం' అని నవ్వుతూ బదులిచ్చాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ.. రవి శాస్త్రికి ధన్యావాదాలు తెలిపాడు. తన టెస్ట్ కెరీర్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని, ఆయనే లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో తాను సాధించిన ఘనతలను అందుకునేవాడిని కాదన్నాడు. ఆయన పట్ల నాకు ఎల్లప్పుడూ గౌరవం ఉంటుంది.'అని కోహ్లీ స్పష్టం చేశాడు. కెరీర్ ఆరంభంలో యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్‌లతో తనకు మంచి సంబంధం ఉండేదని గుర్తు చేసుకున్నాడు. 'మైదానం బయట, లోపల సీనియర్ ఆటగాళ్లతో నాకు మంచి రిలేషన్ ఉండేది. బెంగళూరులో జరిగిన నార్త్ జోన్ టోర్నీలో తొలిసారి నేను యువరాజ్ సింగ్‌ను కలిసాను. నేను భారత తరపున ఆడటం ప్రారంభించనప్పుడు భజ్జు పా, జహీర్ ఖాన్ నాకు అండగా నిలిచారు. ఆటగాడిగా ఎదిగేందుకు సాయపడ్డారు. డ్రెస్సింగ్ రూమ్‌లో నన్ను బాగా చూసుకున్నారు. మైదానం బయట కూడా చాలా సరదాగా ఉండేవారు. లైఫ్ స్టైల్ గురించి అవగాహన కల్పించారు. వారితో ఉన్న బంధాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాను.





# గిల్‌ను ఊరిస్తున్న పలు రికార్డులు

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఈ పర్యటనలో పరుగుల వరద పారిస్తున్నాడు. తొలి టెస్టు టెస్టులో సెంచరీతో రాణించిన గిల్, ఎడ్జ్‌బాస్టన్ మ్యాచ్‌లో ఏకంగా రెండు ఇన్నింగ్స్‌ల్లో భారీ శతకాలతో అదరగొట్టాడు. ఇందులో ఓ డబుల్ సెంచరీ (263 పరుగులు) ఉంది. ఇక రానున్న మూడు టెస్టుల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే, గిల్ 95 ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది.తొలి రెండు టెస్టుల్లోనే గిల్ 500 పరుగుల మార్క్ దాటేశాడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 146.25 సగటుతో 585 రన్స్ చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉండడం విశేషం. దీంతో సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా టాప్‌లో కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో గిల్ అరుదైన రికార్డ్ బ్రేక్ చేసి, చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ఓ టెస్టు సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్‌మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సిరీస్‌లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్‌కు మంచి ఛాన్స్ ఉంది.మరో 390 పరుగులు సాధిస్తే, గిల్ బ్రాడ్‌మన్ రికార్డ్ బ్రేక్ చేస్తాడు. అలాగే ఇంకో 425 రన్స్ స్కోర్ చేస్తే, టెస్టు సిరీస్‌లో 1000 పరుగుల మార్క్ అందుకున్న తొలి బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్‌కు ఈ పరుగులు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. మరి రానున్న మూడు టెస్టుల్లో గిల్ ప్రదర్శన ఎలా ఉండనుందో చూడాలి! అలాగే టెస్టు సిరీస్‌లో అత్యధిక సెంచరీలు బాదిన భారత బ్యాటర్‌గానూ రికార్డ్ క్రియేట్ చేసే ఛాన్స్ గిల్ ముంగిట ఉంది. ఈ లిస్ట్‌లో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ 4 సెంచరీలతో టాప్?లో ఉన్నాడు. గిల్ ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సెంచరీలు బాదేశాడు. ఇంకో రెండు శతకాలు నమోదు చేస్తే ఈ రికార్డు సైతం బ్రేక్ చేస్తాడు.

# హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ అరెస్ట్

## ఫ్రాంచైజీని బెదిరించారని ఆరోపణలు..

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావును తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వివాదం నేపథ్యంలో జగన్‌మోహన్ రావుతో పాటు హెచ్‌సీఏకు చెందిన ఆరుగురు సభ్యులను బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీని జగన్‌మోహన్ రావు బెదిరించారనే విజిలెన్స్ సిఫార్స్ మేరకు సీఐడీ చర్యలు తీసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వ్యవహారంలో ఎస్‌ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్, హెచ్‌సీఏ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. అదనపు టికెట్ల కోసం హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు బెదిరింపులకు పాల్పడుతున్నాడని సన్‌రైజర్స్ హైదరాబాద్ లేఖ రాయడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రభుత్వం.. విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలతో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌పై వచ్చిన అభియోగాలు వాస్తవమేనని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక నేపథ్యంలో తెలంగాణ సీఐడీ చర్యలు చేపట్టింది.సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంతో హెచ్‌సీఏకు కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రతీ ఏడాది కాంప్లిమెంటరీ పాసుల కింద ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం హెచ్‌సీఏకు 10 శాతం టికెట్లు ఇస్తోంది. అయితే మరో 20 శాతం టికెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు దిగాడని సన్‌రైజర్స్ యాజమాన్యం ఆరోపించింది. 10 శాతం టికెట్లు తనకు వ్యక్తిగతంగా ఇవ్వాలని జగన్‌మోహన్ రావు డిమాండ్ చేసాడని, ఇబ్బందులకు గురి చేశాడని హెచ్‌సీఏకు రాసిన లేఖలో పేర్కొంది. ఈ లేఖ లీక్ కావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ కార్పొరేట్ బాక్స్‌కు తాళాలు కూడా వేయించారని, ఈ ఘటన తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఇలా చేస్తే హైదరాబాద్ విడిపోతామని ఆ లేఖలో సన్‌రైజర్స్ హెచ్చరించింది.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్




ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురు చూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు.తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్టలు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను.మన టీమ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు.

# దడక్ సీక్వెల్‌లో త్రిప్తి డిమ్రి

మరాఠిలో సూపర్ హిట్ అయిన సినిమా సైరాత్. రెండు వేరు వేరు కులాల మధ్య జరిగిన ప్రేమ కథగా వచ్చిన ఈ సూపర్ హిట్ సినిమా అనేక భాషల్లో రీమేక్ అయి హిట్ అయింది. అలా బాలీవుడ్ లోను దడక్ పేరుతో రీమేక్ చేసారు. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో ఇషాంత్ కట్టర్ హీరో గా నటించగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించగా అజయ్, అతుల్ సంగీతం అందించారు. అలనాటి అందాల తార శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు స్వీక్వెల్ గా దఢక్ 2 ను వస్తోంది. అయితే తీసిందే రీమేక్ సినిమా దానికి మళ్ళీ సీక్వెల్, ఏంటో బాలీవుడ్ మేకర్స్ వెర్రి అనే కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. సరైన కథలు లేక ఇలా రీమేక్స్ తో గడిపేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది. పోనీ సీక్వెల్ ను అయినా ఫస్ట్ పార్ట్ లో నటించిన వారితో చేస్తున్నారా అంటే అది లేదు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా యానిమల్ ఫేమ్ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా తెరకెక్కుతోంది దఢక్ 2. అందుకు సంబందించి ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సీక్వెల్ కు సాజిద్ ఇక్బాల్ దర్శకత్వం వహిస్తుండగా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నాడు. జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 11న రిలీజ్ కానుంది. అలాగే ఈ ఏడాది ఆగస్టు 1న రిలీజ్ కాబోతుంది.



# ఆగస్ట్7న కూలీ ప్రీ రిలీజ్ ఈవెంట్

తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ'. తమిళ టాప్ దర్శకుడు లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అక్కినేని నాగార్జున, కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటు-డు సౌబిన్ సాహిర్, కట్టప్ప సత్యరాజ్ వంటి స్టార్స్ నటిస్తున్న ఈ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తూ చికిటు అని సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగులోను ఈ సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. కూలీ తెలుగు హక్కు లను రూ. 45 కోట్లకు కొనుగోలు చేసారు ఆసియన్ సురేష్.




# బ్యాడ్ గర్ల్ మూవీకి సెన్సార్ ఓకే

తమిళం నుంచి వస్తున్న వివాదాస్పద చిత్రం బ్యాడ్‌గర్ల్.ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి శివరామన్ కథానాయికగా నటిస్తుంది. వర్షా భరత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలకు సెన్సార్ పలు అడ్డంకులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సినిమా విషయంలో సెన్సార్ బోర్డు మీదా కోర్టు వరకు కూడా వెళ్లాడు వెట్రిమారన్. అయితే ఎన్నో వివాదాలు ఎదుర్కొన్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ చెప్పిన పలు కట్‌లకు చిత్రబృందం అంగీకరించడంతో సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది బోర్డు. ఈ క్రమంలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధంమైంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ పోస్ట్ పెట్టింది. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే ఓ అమ్మాయి కథ ఈ చిత్రం.




Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.